నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12

## వారంటీ లేని పార్టీల గ్యారెంటీలను ప్రజలు నమ్మరు



యువత ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, హాజరైన యువకులు



- బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నది
- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి ఏది?
- సంపదను పెంచుతూ సంక్షేమాల రూపంలో అందరికీ పంచుతున్నం
- ఆకలిచావుల తెలంగాణ నుంచి దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగినం
- మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో వ్యాపారులు, మైనార్టీలు, యువతతో ఆత్మీయ సమ్మేళనాలు.. పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

3లో..

'పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేసుకున్నాం. సీఎం కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నది. వారంటీ లేని పార్టీల గ్యారెంటీలను నమ్మరు' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో వ్యాపారులు, మైనార్టీలు, మెకానిక్‌లు, యువతతో శనివారం ఆయన ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను తెలంగాణ రాష్ట్రంలో చెప్పుకొనే ధైర్యం ఆ పార్టీలకు లేదన్నారు. 2014 నుంచి ఏటా సంపదను పెంచుతూ సంక్షేమాల రూపంలో అందరికీ పంచుతున్నామని తెలిపారు. సాగు, తాగునీటితోపాటు 24 గంటల కరెంట్, పల్లె నుంచి పట్టణం వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్‌కు అండగా ఉంటాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నంత కాలం తెలంగాణ రాష్ట్రానికి తిరుగేలేదని చెప్పారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

*– సూర్యాపేట టౌన్, నవంబర్ 18*

## 'సారీ'తో సరి..

### తెలంగాణ అమరులను అగౌరవపరిచిన చిదంబరం



- కాంగ్రెస్ నేతపై అమరుల కుటుంబ సభ్యుల ఆగ్రహం
- నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాలయాపన చేసిందే కాంగ్రెస్..
- ఆంధ్రా లాబీకి తలొగ్గి పదేండ్ల పాటు నాన్చివేత
- బలిదానాలతోనైనా రాష్ట్రం వస్తుందని వందల మంది ఆత్మార్పణం
- ఎందరో తల్లులకు కడుపుకోత మిగిల్చిన కపట కాంగ్రెస్
- నాడు హస్తం పార్టీ తీరుతోనే యువత, విద్యార్థుల ఆత్మ బలిదానాలు
- పదేండ్ల తర్వాత ఎన్నికల్లో ఓట్ల కోసం చిల్లర మాటలు
- ఉద్యమాలంటే కొందరు పోతారట.. కేంద్రానిది బాధ్యత కాదట

7లో..

తెలంగాణ ఉద్యమం అంటేనే ఒళ్లు గగుర్పొడిచే సంఘటనలు గుర్తొస్తాయి. పోరాట స్ఫూర్తిని తలుచుకుంటే రోమాలు నిక్కపొడుచుకుంటాయి. చిన్న పిల్లల నుంచి పండు ముసలోళ్ల వరకు ఉద్యమంలో కాలుమోపి కదం తొక్కారు. తెలంగాణే శ్వాసగా, ఆశగా బతికారు. నాటి పార్టీల తీరు, సమైక్య నాయకుల వ్యవహారంతో వందల మంది ఆత్మబలిదానాలకు పాల్పడ్డారు. తమ ఆత్మార్పణంతో అయినా కాంగ్రెస్ చలించి తెలంగాణ ఇస్తుందని ప్రాణ త్యాగం చేశారు. ఇలా ఎంతో మంది అసువులు బాశారు. కానీ అమరుల త్యాగాలను కాంగ్రెస్ నేత చిదంబరం చిన్నదిగా కొట్టిపారేశారు. ఏదో మొక్కుబడిగా సారీతో సరిపెట్టారు. దీనిపై అమరుల కుటుంబ సభ్యులు భగ్గుమంటున్నారు. అమరులను అగౌరవపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*– సూర్యాపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*

## రాజకీయాలకే కళంకం రాజగోపాల్‌రెడ్డి



- ఉద్యమకారులను అవమానించే రీతిలో ఆయన వ్యాఖ్యలు
- ఉద్యమకారుడైన మంత్రి జగదీశ్‌రెడ్డి, దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
- మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతిభ్రమించి మాట్లాడుతుండు
- కోమటిరెడ్డి బ్రదర్స్ టికెట్లు ఇస్తామని కోట్లు దండుకున్నది నిజం కాదా
- ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

3లో..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భాష అసహ్యంగా ఉన్నదని, తెలంగాణ ఉద్యమకారులను కించపరిచేలా మాట్లాడడం తగదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ అన్నారు. సూర్యాపేటలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారుడైన మంత్రి జగదీశ్‌రెడ్డి, దళిత ఎమ్మెల్యే అయిన చిరుమర్తి లింగయ్యపై అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందన్న రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో కౌంట్‌లెస్ అని మండిపడ్డారు. జీవితమంతా బ్రోకర్ పనులు చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ జోకర్ పనులను బంద్ చేయాలన్నారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతిభ్రమించిన రాజగోపాల్ రెడ్డి పిచ్చి వాడిలా రోడ్లపై తిరుగుతున్నాడని విమర్శించారు. రాజగోపాల్ రెడ్డి వంటి మానసిక రోగిని భరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి హ్యాట్సాఫ్ అన్నారు.

*– సూర్యాపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*

## రైతు భూమిపై కాంగ్రెస్ కుట్రలు

- భూమాత పేరుతో అసలుకే ఎసరు తెచ్చే యత్నం
- పాత చట్టాలు భూ హక్కుల కల్పనకు యోచన
- పట్టాదారు పాస్ పుస్తకాల్లో మళ్లీ అనుభవదారు కాలమట
- పట్టాదారుల భూములపై కౌలు హక్కులకు కుయుక్తులు
- లక్షలు, కోట్లల్లో ధర పలుకుతున్న భూమి హక్కులపై సందేహాలెన్నో..
- కాంగ్రెస్ నేతల మాటలపై రైతుల ఆగ్రహం
- ధరణితోనే నిశ్చింతగా ఉన్నామంటున్న అన్నదాతలు



**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని, దాని స్థానంలో భూ మాత తెచ్చి పట్టాదారు, కౌలుదారు కాలం పొందు పరుస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అంటున్నాడు.** అంటే ఇప్పుడున్న ధరణితో కాంగ్రెస్ నేతలకు గిట్టుబాటు కాదన్న ధోరణిని ఆయన చెప్పకనే చెప్పినట్లుగా స్పష్టమవుతున్నది. తాము అధికారం లోకి వస్తే ఏం లాభమన్న రీతిలో కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్నట్లు అర్థమవుతున్నది. అందుకే పాతకాలం నాటి పటేల్, పట్వారీ వ్యవస్థ వైపు మొగ్గు చూపుతూ దానికి భూమాత అన్న పేరు తగిలించాలని యోచిస్తున్నారు. భూముల విలువలు లక్షల నుంచి కోట్లకు చేరుతున్న తరుణంలో తిరిగి పట్టాదారు పాసు పుస్తకాల్లో పట్టాదారు కాలం తోపాటు అనుభవదారు లేదా కౌలుదారు కాలం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూడడంపై రైతులు మండిపడుతున్నారు. ఏడాది, రెండేండ్లు కౌలుకు ఇచ్చినంత మాత్రాన కౌలు రైతుల పేర్లు పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలా చేరుస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమిని కౌలుకు ఎవరూ ఇవ్వని పరిస్థితులు రావడం తథ్యమని, ఇదే జరిగితే చిన్న, సన్న కారు రైతుల ఉనికికే ప్రమాదం పొంచి ఉన్నదని క్షేత్రస్థాయి పరిస్థితులు వెల్లడిస్తున్నాయి.

6లో..

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*